జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 16-07-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 729 పేజీలు: 4 వెల : రూ.7



# హేట్సాఫ్.. ఎస్పీ.. మహేశ్వర రెడ్డి

* ఎస్పీగా శ్రీకాకుళంలోనే మొదటి పోస్టింగ్ * 2024లో ఎస్పీగా బాధ్యతలు స్వీకరణ * జిల్లాలో అడుగుపెట్టి రెండేళ్లు * మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ పాలిట సింహస్వప్నం మహేశ్వరరెడ్డి * గంజాయి విక్రయం, రవాణాపై ఉక్కుపాదం * తన సిబ్బంది తప్పు చేస్తే వీఆర్, బదిలీ * పోలీసుల సంక్షేమం కోసం ప్రతివారం ఫోన్ ఇన్ * ప్రతీ నెలా జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం

శ్రీకాకుళం, జులై 15 (వార్త): నేరస్థులు, రౌడీషీటర్ల పాలిట సింహస్వప్నం.. కేవీ మహేశ్వరరెడ్డి 2024 జులై 15న శ్రీకాకుళం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఏఎస్పీగా, ఓఎస్డీగా పనిచేసిన ఆయన 2024లో ఎస్పీగా శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రస్థానం ప్రారంభించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే గంజాయికి గేట్‌వే అయిన శ్రీకాకుళంలో ఉక్కుపాదం మోపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంజాయి విక్రయించినా, తాగినా, తరలించిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు. నగరంలోని శివారు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టడంతో గంజాయికి అడ్డాగా మారిన శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో కొంతమేర అడ్డుకున్నారు. ఇచ్ఛాపురం నుంచి పైడిభీమవరం వరకూ ప్రతీ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఎక్కడెక్కడ పోలీసు సిబ్బంది అవసరం అన్నది గుర్తించి సిబ్బంది కొరత లేకుండా చేశారు. పోలీస్‌స్టేషన్‌లోనే కాకుండా సీసీఎస్, ట్రాఫిక్, జిల్లా పోలీసు కార్యాలయంలో పాతుకుపోయిన వారిని బదిలీ చేశారు. పోలీసులే కాకుండా జిల్లా పోలీసు అధికారులు తప్పు చేశారని నిర్ధారణ అయితే వీఆర్‌కు సైతం వెనుకాడలేదు. రాజకీయ పార్టీల నేతలు రికమండేషన్లు కూడా పనిచేయలేదంటే ఆయన పనితీరు ఇట్టే అర్థం చేసుకోవచ్చు. పనిచేసే వారికి మంచి పోస్టుల్లో ప్రాధాన్యమిచ్చారు. స్టేషన్‌లో కలెక్షన్ కింగ్‌లకు మారుమూల పోలీస్‌స్టేషన్లకు బదిలీ చేశారు. పోలీసు శాఖకు కీ రోల్ అయిన సీసీఎస్, ఇంటెలిజెన్స్ విభాగాన్ని మరింత పటిష్టం చేశారు. పోలీసులు సాంకేతికతను వినియోగించేలా శిక్షణ ఇచ్చారు. రథయాత్ర, సీఎం పర్యటన తదితర బందోబస్తుల్లోనే కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి పర్యవేక్షించడమే గాకుండా స్వయంగా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి రంగంలోకి దిగేవారు. పోలీసుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి శుక్రవారం పోలీసులతో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందుతున్నారు. అలాగే జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా శ్రీకాకుళంలో నూతనంగా 'అభయం' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి హెల్మెట్ ధారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇక ప్రతి ఆదివారం ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్నారు. పోలీసులకు మరింతగా ఉపయోగపడేలా ఎచ్చెర్లలోని ఆర్మ్డ్ రిజర్వుడ్ పోలీసు మైదానాన్ని మరింతంగా అభివృద్ధి చేశారు. పదవీ విరమణ పొందిన పోలీసులకు స్వయంగా జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిపించుకుని సన్మానించి.. అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారు. మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అన్ని విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కేసులు పెండింగ్‌లో లేకుండా ప్రతినెలా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో సమీక్షలు నిర్వహించేవారు. జిల్లాలో క్రైంరేట్ కూడా తగ్గించేలా తనవంతు కృషి చేశారు. చోరీ కేసులకు సంబంధించి దొంగలను పట్టుకోవడమే గాకుండా రికవరీ కూడా చేసేలా చర్యలు చేపట్టారు. దొంగలను పట్టుకున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసలు అందించి అవార్డులు, రివార్డులు అందించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఆయన చేసిన సంస్కరణల వల్ల జిల్లా పోలీసు శాఖ కీర్తి ఇనుమడింపజేసింది. ఆయన వ్యవహారం కొందరు పోలీసులు, అధికారులకు నచ్చకపోయినా.. తాను ఏం చేయాలనుకున్నారో అదే చేసేవారు. జిల్లా పోలీసు శాఖలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డికి 'ఎవరి మాట వినని సీతయ్య' అని అంటుంటారు. జిల్లాలో ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలోనే జిల్లా పోలీసు శాఖలో పలు సంస్కరణలు చేపట్టడమే గాకుండా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్న ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డికి.. హేట్సాఫ్..












## ఫుడ్ పాయిజన్ వ్యవహారంలో

# హెచ్‌ఎం సస్పెన్షన్

* వంట ఏజెన్సీకి షోకాజ్ నోటీస్ * సోంపేటలో విచారణ చేపట్టిన డీఈవో

సోంపేట, జులై 15 (వార్త): సోంపేట పట్టణంలో బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థినుల విషయంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవిబాబు పాఠశాలలో విచారణ జరిపారు. ఎంఈఓ కృష్ణ మోహన్, బాలికల తల్లిదండ్రులు, విద్యా కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ మహిళలను విచారించి సేకరించిన అభిప్రాయాల మేరకు ప్రధానోపాధ్యాయిని పుష్పాంజలి మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని నిర్ధారించారు. ఈ మేరకు హెచ్‌ఎం పుష్పాంజలిని.. డీఈవో సస్పెండ్ చేయడమే గాకుండా సీనియర్ ఉపాధ్యాయునికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. అలాగే వంట విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న వంట ఏజెన్సీ మహిళలకు కూడా షోకాజ్ నోటీసులు అందజేశారు. శానిటేషన్ పనులు చేపట్టేందుకు ప్రత్యేకంగా ఓ మహిళను ఆకస్మికంగా నియమించారు. ఎట్టకేలకు అస్వస్థతకు గురైన పాఠశాల బాలికలందరూ ఆరోగ్యరీత్యా సర్దుకోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



# పేదింటికి పెద్ద కష్టం!

**- తీవ్రంగా గాయపడిన వెంకటరమణ మృతి**

**- అనాథగా మారిన కుటుంబం**







**మందస, జులై 15(వార్త):** అసలే పేద కుటుంబం.. ఆపై పెద్ద కష్టం.. కష్టాలు బహుశః పేద కుటుంబాలకే ఎక్కువగా వస్తాయేమో.. ఏది ఏమైనా.. ఓ నిర్లక్ష్యపు డ్రైవింగ్ పేద కుటుంబానికి పెద్ద ఆపద తీసుకువచ్చింది. మందస మండలంలోని లొహారిబంద గ్రామానికి చెందిన నర్తు వెంకటరమణ, తులసమ్మ ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తుండగా.. మందస పట్టణానికి చెందిన ఓ యజమాని లగేజి ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటరమణ, మురపాల తులసమ్మ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. వెంకటరమణ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కానీ.. అక్కడ కూడా నయం కాకపోవడంతో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. కేజీహెచ్లో చికిత్స పొందుతూ వెంకటరమణ (28) మరణించారు. వెంకటరమణ పేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. మృతునికి భార్య రోజా, రెండేళ్ల కుమార్తె, ఆరు నెలలు బాబు ఉన్నాడు. వెంకటరమణ పరిస్థితి ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో గ్రామస్తులు ఆయన మరణించక ముందు చికిత్సకై సాయం చేయాలని సోషల్ మీడియాలో కోరారు. కానీ.. దురదృష్టవశాత్తూ వెంకటరమణ మరణించడంతో గ్రామస్తులు కూడా ఆయన కుటుంబం పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరణించిన వెంకటరమణ మృతదేహానికి విశాఖపట్నంలోని కేజీహెచ్లో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం లొహారిబందకు తీసుకువచ్చారు. కాగా.. ఆటో నిర్లక్ష్యం వలనే వెంకటరమణ మరణించాడని, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## స్వచ్ఛ పథం..పల్లెలు పరిశుభ్రం



**జి.సిగడాం, జులై 15(వార్త):** స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధవారం నిరంతర పారిశుధ్య ఉద్యమంగా చేపట్టాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. బుధవారం గోబ్బూరు గ్రామంలో స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని వారు ప్రారంబించారు. వారి సమక్షంలో పరిసరాల పరిశుభ్రతపై ఎంపీడీఒ జి. రామకృష్ణారావు, పంచాయితీ కార్యదర్శి రౌతు చైతన్య కుమారి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో వీధి వీధుల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు.రహదారులు పరిసరాలు శుభ్రపరిచి ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి అద్యక్షులు పైల విష్ణుమూర్తి,మీసాల రవికుమార్,ఏఎంసి ఉపాధ్యక్షుడు బురాడ వెంకటరమణ, డిప్యూటీ ఎంపీడీవో మురళి, విర్వో లక్ష్మణరావు,మాజీ సర్పంచ్ మహదాస్యం చిన్నారావు, నాయకులు టంకాల మౌళీశ్వరరావు, పడాల అప్పన్న, కూనిబిల్లి కూర్మారావు, నక్క మురళీ, మక్క నారాయణరావు, ముద్దాడ గౌరీ, డి.పార్వతమ్మ సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు పాసు పుస్తకాలు



**జి.సిగడాం, జులై 15(వార్త):** అర్హులైన రైతుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుతెలిపారు. తహాసీల్దార్ ఎం.సరిత అద్వర్యంలో బుధవారం గొబ్బూరు రెవెన్యూ గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాజముద్రతో కాకుండా తప్పులు తడకలతో కూడిన పాస్‌పుస్తకాలు అందజేయడంతో అవి పనికిరాకుండా పోయాయని తెలిపారు. 584పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని,పాస్‌పుస్తకాల ప్రింటింగ్‌లో తప్పులు ఉంటే వాటిని సరిచేసి మరో రెండు మూడురోజుల్లో అధికారులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ మహాదాస్యం చిన్నారావు, మండల కూటమి అద్యక్షులు పైల విష్టు మూర్తి, మీసాల రవి కుమార్,ఎఎంసీ ఉపాద్యక్షులు బురాడ వెంకటరమణ, తహాసీల్దార్ ఎం. సరిత, ఎంపీడీఒ జి.రామకృష్ణారావు,డిప్యూటీ ఎంపీడీవో మురళీ,పంచాయతీ కార్యదర్శి రౌతు చైత్యన్య కుమారి, విర్వో లక్ష్మణరావు,నాయకులు కుదిరెల్ల బుజ్జి, పడాల అప్పన్న, కూనిబిల్లి కూర్మారావు, సాకేటి నాగరాజు,మక్క నారాయణరావు, చిత్తిరి తిరపతిరావు, పలిశెట్టి సూర్యనారాయణ, ముద్దాడ గౌరీ, కూటమి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం తగదు



**సోంపేట, జులై 15(వార్త):** విద్యార్థుల ప్రాణాలతో అధికారులు, ఉపాధ్యా యులు చెలగాటం ఆడడం తగదని సోంపేట జడ్పిటిసి సభ్యురాలు తడక యశోదమ్మ, మాజీ సర్పంచ్ తడక జోగారావు పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిన బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. ఎంఈఓ, స్కూల్ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులను కలిసి ఈ విషయమై చర్చించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదంటూ,పరిశుభ్రమైన మంచినీరు అందించడం లేదంటూ, శానిటేషన్ అస్సలు బాగోలేదంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయుల మధ్య సమన్వయం కూడా లేదని జడ్పిటిసి వాపోయారు. అధికారుల పర్యవేక్షణ కూడా నామ మాత్రమేనని అన్నారు. ఇటువంటి నిర్లక్ష్యం వలన విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారని ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ రంగంలో కనీస వేతనాలు సవరించాలి

**మందస, జులై 15(వార్త):** షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ రంగంలో కనీస వేతనాలు సవరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మందస మండల కన్వీనర్ కె.కేశవరావు డిమాండ్ చేశారు. జూలై 30న జరిగే కలక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని జీడి కార్మికులకు పిలుపునిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మందస మండల కన్వీనర్ కె.కేశవరావులు మాట్లాడుతూ గత 19 ఏళ్ళు నుండి జీడి పరిశ్రమల కార్మికులకు కనీస వేతనాల జీఓలు సవరించబడలేదన్నారు. పీఎఫ్, ఇఎస్ఐ గ్రాడ్యూటీ, బోనస్, వెల్ఫేర్ వంటి కనీస సంక్షేమ చట్టాలు ఉన్నప్పటికీ జీడి కార్మికులకు అందకుండా పోయాయని అన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటంలో జీడి కార్మికులంతా కదలాలని పిలుపునిచ్చారు. జూలై 30న జరిగే కలక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు ఆర్.ఏకాశి, కె.కృష్ణారావు, ఎస్.వల్లభరావు, ఎ.కృష్ణారావు, ధర్మారావు, రమేష్, జగ్గారావు, లచ్చుమయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యల తీర్చడానికే 'పొలం పిలుస్తోంది'



**జి.సిగడాం, జులై 15(వార్త):** రైతుల సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని చేపడుతుందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. బుధవారం జి.సిగడాంలో ఏడీ వడ్డాది శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖఅధికారి బెండి బాబ్జి ఆధ్వర్యంలో పోలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ప్రారంభించి మాట్లాడారు లాభసాటి వ్యవసాయంపై వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు రైతులను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు.రైతులకు అవసరమైన యాంత్రీకరణ పరికరాలను సబ్సిడీపై త్వరలో ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రైతులు భూ సారం, ఆరోగ్యకరమైన పంటలను పండించేందుకు యూరియా ఎరువు వాడకాన్ని తగ్గించి నానో యూరియా న పంటలపై డ్రోన్, ప మిషన్ లతో మందులు పిచికారి చేసే విధానాన్ని అలవర్చుకోవాలని వివరించారు. వ్యవసాయ అదికారులు రైతుల పంటలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రతి రైతు ప్రభుత్వానికి దాన్యం అమ్ముకునే విధంగా ఈ క్రాప్ చేయాలని అదికారులకు సూచించారు. ఈ క్రాప్ జరిగే సమయంలో రైతులు కూడా అదికారులకు సహకరించాలని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి అద్యక్షులు పైల విష్టు మూర్మి, మీసాల రవికుమార్, ఎఎం సీ ఉపాద్యక్షుడు బురాడ వెంకటరమణ, తహాసీల్ధార్ ఎం. సరిత, ఎంపీడీఒ జి. రామకృష్ణారావు, ఎపీఒ చోళ్ల సత్యనారాయణ, ఎపీఎం రెడ్డి రామకృష్ణ, ఏఈలు యువరాజు, కుసుమ, లతాశ్రీ, పంచాయితీ కార్యదర్శి తలసీ ప్రసాద్ సాహు, నాయకులు బాల బోమ్మ వెంకటేశ్వరావు టంకాల మౌళీశ్వర రావు, కుదిరెళ్ల బుజ్జి, ముద్దాడ గౌరీ, కూని బిల్లికూర్మారావు, మక్క నారాయణరావు, పడాల అప్పన్న, మండల.వ్యవసాయ శాఖ సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లు, వంట పాత్రల పంపిణీ



**పలాస, జులై 15 (వార్త):** అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బలమైన పునాదులని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. పలాస నియోజకవర్గంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని మరింత మెరుగ్గా అందించాలనే ఉద్దేశంతో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ (ఐసిడీఎస్) ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లు, వంట పాత్రల పంపిణీ కార్యక్రమం బుధవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బలమైన పునాదులని అన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పరిశుభ్రమైన వాతావరణంలో పోషకాహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం దశలవారీగా కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ పరిధిలోని మందస మండలంలోని 176 అంగన్వాడీ కేంద్రాలకు, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని 189 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లు, వంట పాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ పంపిణీ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో వంట ప్రక్రియ మరింత సులభతరమై, పరిశుభ్రంగా నిర్వహించడానికి వీలుకానుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఐసిడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పివో కే పార్వతి, సంబంధిత శాఖ అధికారులు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు లత, గంగమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని ఉద్దానంలో కార్గో ఎయిర్‌పోర్టు వద్దు

**- రైతుల మనోభావాలను గౌరవించాలి**

**- బాధిత గ్రామాల్లో రైతుల నిరసనలు**

**మందస, జులై 15(వార్త):** పచ్చని ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్టును నిర్మించవద్దని రైతులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతంలోని బిడిమి, భేతాళపురం, తెలగగంగువాడ, రాంపురం, మీలగంగువాడ తదితర గ్రామాల్లో కార్గో ఎయిర్‌పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సాముహిక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఛలో పలాస ఆర్‌డీఓ కార్యాలయం మహాధర్నా కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతి ఉండటంతో ఈ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇటీవల బిడిమి గ్రామంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిర్వహించిన సభలో భేతాళపురం గ్రామానికి చెందిన కార్గో ఎయిర్‌పోర్ట్ బాధిత రైతుల తరపున మాట్లాడే అవకాశం కల్పించకపోవడంతో, మా నిరసనను మరో సారి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. అందులో భాగంగా కార్గో ఎయిర్‌పోర్ట్ బాధిత రైతులందరూ "ఎయిర్‌పోర్ట్ వద్దు... మా భూములే ముద్దు" అంటూ నినాదాలు చేస్తూ శాంతియుత నిరసన చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ పేరుతో మా పచ్చని, సస్యశ్యామలమైన కొబ్బరి, జీడి, పనస, మునగ, మామిడి పంట భూములను కోల్పోవడానికి సిద్ధంగా లేమని, మా జీవనాధారమైన వ్యవసాయ భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వబోమన్నారు. మా భూములు -- మా హక్కు, రైతుల మనోభావాలను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో కార్గో ఎయిర్‌పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీకి చెందిన ఆయా గ్రామాల నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలు ది..
## చిన్నారుల ఆరోగ్య భవిష్యత్‌కు పునాదులు




**మందస, జులై 15(వార్త):** అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బలమైన పునాదులని పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీషా అన్నారు. మందస మండలంలోని 176 అంగన్ వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టౌవ్లు, వంట పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా శిరీషా మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పరిశుభ్రమైన వాతావరణంలో పోషకాహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం దశలవారీగా కల్పిస్తోందని తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మందస ప్రాజెక్టు పీఓ పెద్దింటి అరుణ, యూడీసీ శోభారాణి, సూపర్ వైజర్ సీహెచ్ వీ రామలక్ష్మి, లక్ష్మి, జయలక్ష్మి, అంగన్ వాడీ, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 108 పైలట్ మురళీమోహన్‌కు శస్త్ర చికిత్స

**- దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్న 108 సంఘం నాయకులు**



**మందస, జులై 15(వార్త):** అన్యాయంగా 108 అంబులెన్స్ పైలట్ వాయలపల్లి మురళీమోహన్ దాడి గురయ్యారు. ఈ దాడిలో ఆయన రిబ్స్ విరిగిపోయింది. ప్రస్తుతం మురళీమోహన్ శ్రీకాకుళంలోని రిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. మందస మండలంలోని మందస-హరిపురం రహదారిలో పితాతొళి జంక్షన్ సమీపంలో ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నర్తు వెంకటరమణ, మురపాల తులసమ్మ తీవ్రంగా గాయపడ్డారు. అనుకోని విధంగా క్షతగాత్రుల బంధువులు పైలట్ మురళీమోహన్ పై దాడి చేశారు. ఈ దాడిలో ఆయన స్పృహ కోల్పోయారు. హరిపురం సామాజిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకై శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. వైద్య పరీక్షలు చేయడంతో గుండెపై ఉన్న ఓ ఎముక విరిగిపోయిందని గుర్తించారు. ధీంతో బుధవారం మురళీమోహన్ కు శస్త్ర చికిత్స చేశారు. చేయని నేరానికి శిక్షను మురళీమోహన్ అనుభవించారు. కాగా.. ఈ సంఘటనపై 108 ఉద్యోగుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. హరిపురం సీహెచ్సీలో 108 పైలట్ వి.మురళీమోహన్ పై నర్తు శంకర్ దాడి చేశారని వారు ఆరోపించారు. ఘటనలో మురళీ తీవ్రంగా గాయపడ్డారని, ఆయనకు రిమ్స్ తరలించగా ఎడమ భుజం పక్కటెముకలు విరిగిపోయాయని తెలిపారు. ఈ సంఘటనపై 108 ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితుడిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి
## పోరాటాలే శరణ్యం



**మందస, జులై 15(వార్త):** సుదీర్ఘకాలం పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ప్రతీ ఉపాధ్యాయుడు పోరుబాట పట్టాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కొప్పుల భానుమూర్తి పిలుపునిచ్చారు. ఏపీటీఎఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో మందస మండలంలో ఆయన పర్యటించారు. మందస, బీఎస్ పురం, సొండిపూడి, సిద్ధిగాం, పింపిడియా, హోన్నాలి, బెల్లుపటియా, సిరిపురం, పొత్తంగి పాఠశాలలను సందర్శించి ఆయా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం పీఆర్సీ కమిషన్ ను తక్షణం నియమించాలని, మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని, మోడల్ ప్రైమరీ పాఠశాల్లో పీఎస్ హెచ్ఎం పోస్టులను ఎస్జిటీలకు ప్రమోషన్ ద్వారా ఇవ్వాలని, పెండింగ్ డీ ఏ లను విడుదల చేయాలని మరియు ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు పెండింగ్ సమస్యలు పరిష్కరించకపోతే, భవిష్యత్ లో పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సభ్యత్వం నమోదు, సమస్యలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆయనతో పాటుగా ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, మండల కార్యవర్గ సభ్యులు కర్రి పాపారావు, బి.మురళీమోహన్, ఎ.అప్పారావు, ఎన్.ఢిల్లేశ్వరరావు, ఎస్.జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడకు ఘన నివాళి

**సోంపేట, జులై 15(వార్త):** ఇటీవల మృతి చెందిన మాజీ మంత్రి, సీనియర్ రాజకీయవేత్త, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంకు సోంపేట పట్టణ తెలగ సంఘం ఘనంగా నివాళులర్పించింది. పట్టణంలో బుధవారం ముద్రగడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పలువురు మాట్లాడారు. రాజకీయాలలో నీతి నిజాయితీలకు మారుపేరైన ముద్రగడ పద్మనాభం పేద కాపు సమాజం కోసం, వారి ఉద్ధరణ కోసం ఉద్యమాన్ని నిర్మించి ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఆయన సేవలు నిరంతరం కాపు సమాజంలో పదిలంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఇందుగు లక్ష్మీనారాయణ, నామాల పార్వతీశం, బల్ల వల్లభరావు, నారాయణ, శీలం బాలు, బాలకృష్ణ,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.




జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

# ప్రకృతి సంపదను కొల్లగొట్టడమే అభివృద్ధా?

## -సూటిగా ప్రశ్నించిన వామపక్ష నేతలు

## - పలువురు హౌస్ అరెస్టు




**పలాస జూలై 15 (వార్త):** కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో ప్రజల ఆస్తులను ప్రకృతి సంపదను కొల్లగొట్టడమే మీరు చేసిన అభివృద్ధా? అని కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడుని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర.వెంకటరమణ, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల. మాధవరావు, సిపిఐ లిబరేషన్ నాయకులు మద్దిలి రామారావు ప్రశ్నించారు. ఉద్దానాన్ని విధ్వంసం చేసే కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదన రద్దు చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ జూలై 15వ తేదీన చలో ఆర్డివో కార్యక్రమంకు వెళ్లకుండా పోలీసులు గ్రామాలలో బుధవారం ఆంక్షలు విధించారు. ముందు రోజు రాత్రి 11 గంటల నుండే వామపక్ష నాయకులు డి గోవిందరావు, చాపర వెంకటరమణ, వంకల మాధవరావు, యన్ గణపతి,మద్దిలి రామారావు,పి కుసుమల ఇళ్ల వద్ద హౌస్ అరెస్టులు చేసేందుకు పోలీసులును కాపలా పెట్టారు. రైతులను రాకుండా అడ్డుకున్నారు. దీనిని నిరసిస్తూ బిడిమి,రాంపురం, బేతాళపురం, గంగువాడ ఒంకులూరు 18 గ్రామాలలో గ్రామాలలో నిరసన ప్రదర్శనలు చేశారు. అనంతరం గ్రామాల నుండి ప్రతినిధులు ఆర్టీవో ఆఫీస్ కు చేరుకున్నారు. ఆర్ డివో కార్యాలయంకు కూడా రానివ్వకుండా అడ్డుకుంటే నిరసన కారులు అడ్డుకున్న ప్రాంతానికి ప్రదర్శనగా బయలుదేరారు. ఈ నేపథ్యంలో పోలీసులుకు వామపక్ష నాయకులకు మధ్య తోపులాట జరిగింది. ఒక సందర్భంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఒకవైపు ఆందోళనకారులు మరొకవైపు తోపులాట జరిగింది. నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వామపక్ష నేతలు మాట్లాడుతూ 3సార్లు ఎంపీగా, ఒకసారి కేంద్రమంత్రిగా ఉన్న మీరు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటి? అని ప్రశ్నించారు. సుదీర్ఘ సముద్ర ప్రాంతంలో ఒక్క ఫిషింగ్ హార్బర్ మీరు నిర్మించారా?, ఎన్నికల్లో జీడికి గిట్టుబాటు ధర కల్పిస్తామని చేసిన వాగ్దానాన్ని అమలు చేశారా?, వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ కు 200 కోట్లు కేటాయిస్తే రిజర్వాయర్ ద్వారా రెండు పంటలకు నీరు ఇవ్వవచ్చునని, ఒక్క పైసాఅయినా తెచ్చారా? 100 కోట్లు కేటాయిస్తే వంశధార-నాగావళి అనుసంధానం చెయ్యొచ్చునని, మీరు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్ కు 20 సంవత్సరాల కాలంలో 19 కిలోమీటర్లు కాలువ గట్టు తవ్వలేకపోయారని మండిపడ్డారు. ఎందుకు నిధులు కేటాయించలేదని ?,2019లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కోడి రామ్మూర్తి స్టేడియం పగలగొట్టి 10 కోట్లు కూడా ఎందుకు కేటాయించలేకపోయారు?, పాత్రుని వలస మల్టీపర్పస్ స్టేడియం కోసం 33 ఎకరాలు 2014లో సేకరించి నేటికీ నిధులు ఎందుకు కేటాయించలేదని, పనులు ఎందుకు ప్రారంభించలేదు? అని ప్రశ్నించారు. వంశధార బ్యారేజ్ శిథిలావస్తకు చేరుకుందని, ఆధునీకరణ కోసం 1500 కోట్లు అవసరమని, ప్రతిపాదనలు పంపినప్పటికీ ఒక్క సిల్లి గవ్వ కూడా కేటాయించుకోలేకపోయిన మీరు, జిల్లా అభివృద్ధి కోసం మాట్లాడే నైతిక హక్కు లేదని ఎద్దేవా చేశారు. భూములు ఇస్తే అభివృద్ధి జరుగుతుందని అబద్ధపు ప్రచారాలు చేసి మీ పక్కనే ఉన్న కాకరాపల్లిలో ముగ్గురు మనుషులను బలితీసుకొని, 2020 ఎకరాలు బలవంతంగా తీసుకొని, ఎన్ని ఫ్యాక్టరీలు నిర్మించారు? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు? అని ప్రశ్నించారు. ఆ ఫ్యాక్టరీలన్నీ ఆకాశంలో కట్టారా? అని ఎద్దేవా చేశారు. ప్రకృతి వైపరీత్యాలు నుండి జిల్లాను కాపాడడంలోనూ, జిల్లాలో ఏకకాలంలో నాలుగు పంటలు పండే ఉద్దాన ప్రాంత భూమిని, అక్కడ ఉండే ఉద్యానవనాల వల్ల వేలాది మంది రైతులు, కార్మికులు తరతరాలుగా జీవనం పొందుతున్నారని అన్నారు. ఉద్దానంలో విధ్వంసం సృష్టించడమే మీరు చేసిన అభివృద్ధా?అని ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే ప్రజల భూములు గుంజుకోవడం కాదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి చివర భూముల వరకు నీరిస్తే ప్రజల ఆదాయం పెరుగుతుందని, తద్వారా ప్రజలు కొనుగోలు శక్తి పెరిగి వ్యవసాయ ఆధార పరిశ్రమలు వస్తాయని, తద్వారా ప్రజలకు ఉపాధి దొరుకుతుందని, జిల్లా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. కార్గో ఎయిర్పోర్ట్ ప్రాంతంలో భూములు జోలికొస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కార్గో వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు, కార్యదర్శి జోగి అప్పారావు, వామపక్ష నాయకులు పి నాగేశ్వరరావు, సి హెచ్ రవి, బి కుర్మారావు, పోరాట కమిటీ సభ్యులు బత్తిని లక్షణరావు, గుంటు లోకనాధం, లండ రామస్వామి, పొట్టి ధర్మారావు, యన్ పరుశురాము, జోగి శ్రీదేవి, యల్ సంధ్య, గుంటు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు ఎన్ఈఆర్, కొండ్రు, ఎంపీ కలిశెట్టి



**జి.సిగడాం, జులై15(వార్త):** వాంగ్రంగి జంక్షన్ వద్ద మాజీ సర్పంచ్ సాకేటి నాగ రాజు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, కొండ్రు మురళీమోహన్ ఎంపీ కలి శెట్టి అప్పలనాయుడు ఆవిష్కరించారు. అనంతరం వారితో పాటు మండలంలోని ప్రజాప్రతినిధులు పూలదండలు వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే ఎంపీ మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొద టి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తండ్రికి వచ్చిన చిన్న ఆలోచన ఆయ నను ప్రపంచ జ్ఞానిగా తీర్చిదిద్దిందని తెలిపారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉ న్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రా జ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొం దారన్నారు. ఎవర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికికాద ని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ ఉపాధ్యక్షులు బురాడ వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు బురాడ శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షులు పైల విష్టుమూర్తి, మీసాల రవి కుమార్, వారితో పాటు సనపల త్రినాధరావు, బి.బాస్కరరావు, చింత మల్లేశ్వరరావు, గ్రామ పెద్దలు, గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

## గరిమెళ్ల రచనలను పాఠ్యాంశాలుగా చేర్చాలి



**పోలాకి, జులై 15 (వార్త):** భారత స్వాతంత్ర్య పోరాటంలో శ్రీకాకుళం జిల్లాకు విశిష్ట గుర్తింపు తీసుకొచ్చిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి గరిమెళ్ల సత్యనారాయణ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గరిమెళ్ల మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాడాన రాజు కోరారు. గరిమెళ్ల సత్యనారాయణ 133వ జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో పలువురు గరిమెళ్ల దేశభక్తి, సాహిత్య సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బాడాన రాజు మాట్లాడుతూ సమాజంలో చైతన్యం నింపిన గరిమెళ్ల రచనలను నేటి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. కమిటీ నాయకులు ఇలపండ గణపతిరావు, లావేటి కృష్ణారావు, దుబ్బ కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు గరిమెళ్ల పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గరిమెళ్ల సత్యనారాయణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గరిమెళ్ల సత్యనారాయణ వంటి నిస్వార్థ దేశభక్తులను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశ సేవకు అంకితమవాలని పిలుపునిచ్చారు. ప్రగతి సాహితీ సమాఖ్య అధ్యక్షుడు ఇలపండ గణపతిరావు ఆలపించిన "మాకొద్దీ తెల్లదొరతనం" గీతం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి హాజరైన వారిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లావేటి కృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వరరావు, గరిమెళ్ల మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన డబ్బులు - మన లెక్కలు యాప్ ఎంతో కీలకం



**పలాస, జూలై 15 (వార్త):** స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా నమోదు చేయడంలో "మన డబ్బులు -- మన లెక్కలు"యాప్ ఎంతో కీలకమని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ బి.శైలజా పేర్కొన్నారు. బుధవారం పలాస మున్సిపల్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల ఆర్థిక, స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా నమోదు చేయడంలో "మన డబ్బులు -- మన లెక్కలు"యాప్ శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రిసోర్స్ పర్సన్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించి, ఆర్థిక వివరాలను సకాలంలో నమోదు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు డిజిటల్ విధానాల వినియోగం అవసరమని పేర్కొన్నారు. యాప్ ద్వారా ఆర్థిక నిర్వహణ మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో పట్టణ సాంకేతిక నిపుణుడు రాము, జీవనోపాధి సాంకేతిక నిపుణుడు కిశోర్, బ్యాంకు అనుసంధాన సాంకేతిక నిపుణురాలు శారధావాణి, జిల్లా ప్రాజెక్టు నిర్వహణ విభాగం డేటా నిర్వహణ అధికారి జ్ఞానేశ్వరరావు, నగర మిషన్ మేనేజర్ పి.మోహన్ రావు, డేటా నిర్వహణ అధికారి విజయ్ కుమార్ పాల్గొని యాప్ వినియోగ విధానం, డేటా నమోదు, ఆర్థిక లావాదేవీల నమోదు, నివేదికల తయారీ తదితర అంశాలపై రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో యాప్ అమలు పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అధికారులు చర్చించారు. సంఘ స్థాయి సమాఖ్యల రిసోర్స్ పర్సన్‌లు, పట్టణ స్థాయి సమాఖ్యల రిసోర్స్ పర్సన్‌లు యాప్‌లో వివరాలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలాస-కాశీబుగ్గ పట్టణానికి చెందిన కమ్యూనిటీ స్థాయి రిసోర్స్ పర్సన్‌లు, వివిధ స్థాయిల రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరిస్తే ప్రాణ రక్షణ




**మందస, జులై 15(వార్త):** శిరస్త్రాణం ధరిస్తే ప్రాణాలకు రక్షణ కలుగుతుందని కాశీబుగ్గరూరల్ సీఐ ఎం.తిరుపతిరావు అన్నారు. మందస మండలంలోని బాలిగాం గ్రామంలో అభయం కార్యక్రమం జరిగింది. రోడ్డు ప్రమాదాలపై ప్రజలు, వాహనదారులకు అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నియమ, నిబంధనల ప్రకారం.. రవాణా నిబంధనలను పాటించి, వాహనాలు నడపాలన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిస కాకుండా తల్లిదండ్రులు పిల్లల పట్ల దృష్టిసారించాలన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. గ్రామాల్లో డ్రగ్స్, మత్తుపదార్థాలు విక్రయిస్తే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ సభ్యులను విస్మరించడం తగదు




**నరసన్నపేట, జులై 15 (వార్త):** ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పరిపాలనాపరమైన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీలకు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహించడం సరైన విధానం కాదని నరసన్నపేట మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) ఆరంగి మురళీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన నరసన్నపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలంలో 22 మంది ఎంపీటీసీలు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులని గుర్తు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధికారులు వ్యవహరించడం వల్ల ప్రజాప్రతినిధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు సంబంధించిన ప్రతి కార్యక్రమంలో ఎంపీటీసీలకు ముందస్తు సమాచారం అందించి, వారితో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమన్వయం పాటించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మురళీధర్ కోరారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కట్టడాల కూల్చివేతపై పోరాటం



**మందస, జులై 15(వార్త):** మందస ప్రాచీన కట్టడాలు కూల్చివేతపై పోరాటం చేస్తామని, అనుమతులు లేని తవ్వకాల వెనుక అనుమానాలున్నాయని ప్రాచీన కట్టడాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ మామిడి కోదండరావు అన్నారు. గోపాలసాగరం ఆధునీకరణ పేరిట ప్రాచీన కట్టడాలను ధ్వంసం చేయడం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని, ప్రాచీన కట్టడాల పరిరక్షణ కమిటీ ఈ ప్రాచీన మండపం విధ్వంసంపై వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఈసీ(ఇంజనీరింగ్ కన్సల్టింగ్) అధికారి సురేష్ వర్మతో చర్చించారన్నారు. ఈ సందర్భంగా పొందర దుధిష్ఠి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ... పురాతన మండపం కూల్చివేతకు సంబంధించి తాము ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారన్నారు. ప్రభుత్వ అధికారుల దాటవేత సమాధానాలు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. కాంట్రాక్టర్ చెబుతున్న సమాధానాలు కూడా వాస్తవాలకు దూరంగా ఉన్నాయన్నారు. ఓపెన్ జిమ్ నిర్మాణానికి కావలసిన స్థలం ఎదురుగానే ఉన్నప్పటికీ, ఈ ప్రాచీన నిర్మాణాలను ధ్వంసం చేయడం వెనుక అనేక కుట్ర కోణాలు దాగున్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గోపాలసాగరం నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న రెవెన్యూ అధికారిణి ఇందిర కూడా ఈ అభివృద్ధి పనులకు సంబంధించి సంపూర్ణమైన, సమగ్రమైన అవగాహన లేదని స్పష్టమవుతోందన్నారు. తనకు ఈ పనుల 'వర్క్ డిజైన్' గురించి కూడా తెలియదని ఆమె పేర్కొనడం గమనార్హమన్నారు. దాదాపు 50 లక్షల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులపై బాధ్యత వహించాల్సిన ప్రభుత్వ అధికారులకు ఎవరికి సరైన అవగాహన లేకపోవడం వల్లే... కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పూర్ణచందు పట్నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సంఘసేవకులు గిన్ని తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ... ధ్వంసం చేసిన ప్రాచీన నిర్మాణ స్థలంలో తిరిగి మండపాన్ని నిర్మించి, ఆ ప్రదేశాన్ని ప్రాచీన వారసత్వ సంపదగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ జిమ్ నిర్మాణానికి ప్రత్యామ్నాయ స్థలాలు అందుబాటులో ఉన్నాయని, వాటిలోనే జిమ్ ఏర్పాటు చేసుకోవాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఎర్నాకుల శ్రీనివాసరావు, గౌరంగ పండ, వెంకన్న, కురేష్, సంతోష్, నిరంజన ప్రధాన్, శ్రీనివాస పాడి, కంచి బెహరా తదితరులు పాల్గొన్నారు.

## భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈవో



**సారవకోట, జులై 15 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సారవకోట మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) మడ్డు వెంకటరమణ బుధవారం పరిశీలించారు. మండల పరిధిలోని అలుదు జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో తయారుచేస్తున్న ఆహారాన్ని పరిశీలించి, వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, వంట విధానంపై ఆరా తీశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు పాఠశాల హాజరు శాతాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, వంట సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రతిరోజూ నాణ్యమైన భోజనం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## ద్వంద్వ ఓటర్లు ఒకే ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలి

**నరసన్నపేట, జులై 15 (వార్త):** వేర్వేరు ప్రాంతాల్లో రెండు ఓట్లు నమోదైన వారు తప్పనిసరిగా ఏదో ఒక ప్రాంతంలోని ఓటును మాత్రమే కొనసాగించుకోవాలని నరసన్నపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి బి. జయదేవి స్పష్టం చేశారు. బుధవారం నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ప్రజాప్రతినిధులను ఉద్దేశించి ఆమె ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటరు జాబితాను తప్పులులేని విధంగా రూపొందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన వారి వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, అనర్హుల పేర్లు జాబితాలో లేకుండా చర్యలు తీసుకోవడం ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ద్వంద్వ ఓటర్ల వివరాలను గుర్తించి అవసరమైన మార్పులు చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎరువుల కోసం రైతులు యాప్‌లో నమోదు చేయాలి

**ఇచ్ఛాపురం, జులై 15 (వార్త):** ఇచ్ఛాపురం మండలంలోని 11 రైతు సేవా కేంద్రాల పరిధిలో గ్రామసభలు నిర్వహణ - కౌలు రైతుల నమోదు,యాప్ ద్వారా ఎరువుల పంపిణీపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం మండలంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో గ్రామసభలు నిర్వహించి రైతులకు యాప్ ద్వారా ఎరువుల పంపిణీ విధానం కౌలు రైతుల నమోదు పై విస్తృత అవగాహన కల్పించారు. గ్రామసభల్లో రైతులకు యాప్‌లో భూమి యజమాని లేదా సాగుదారుగా వారి వివరాలు నమోదై ఉన్నాయో లేదో ఎలా పరిశీలించుకోవాలో, నమోదు లేకపోతే వెంటనే నమోదు చేసుకునే విధానాన్ని వివరించారు. కౌలు రైతులు తప్పనిసరిగా వ్యవసాయంగా నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువులను సకాలంలో పొందవచ్చని తెలియజేశారు. రైతులు అవసరమైన మేరకే యూరియా, డీఏపీ, ఎన్‌పీకే ఎరువులను వినియోగించాలని, అధిక మోతాదులో ఎరువులు వేయడం వల్ల పంటపై ప్రతికూల ప్రభావం ఉంటుందని వ్యవసాయ అధికారులు సూచించారు. ప్రస్తుతం మండలంలో యూరియా 181 మెట్రిక్ టన్నులు, డీఏపీ 20 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, రైతులు సమీప రైతు సేవా కేంద్రం ద్వారా విధానంలో ఎరువులు పొందవచ్చని తెలిపారు. తులసిగాం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ వెంకట రావు ఎంపీడీవో ప్రభాకర్ రావు మండల వ్యవసాయ అధికారి అజయ్ కుమార్ పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా చర్చించి, కౌలు రైతుల నమోదు, ద్వారా ఎరువుల పంపిణీ విధానం, భూ వివరాల ధృవీకరణపై అవగాహన కల్పించారు. ఈ గ్రామసభల్లో వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జిలు, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు మరియు కౌలు రైతులు సంఖ్యలో పాల్గొన్నారు.




## ముద్రగడ మరణం తీరని లోటు

## - మాజీ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

**పలాస, జులై 15 (వార్త):** సామాజిక ఉద్యమకారుడు, ప్రముఖ నేత ముద్రగడ పద్మనాభం మృతి తీరని లోటని వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం మాజీ చైర్మన్ బల్ల గిరిబాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం ముద్రగడ పద్మనాభం జీవితాంతం పోరాడారని అన్నారు. ఆయన చేపట్టిన ఉద్యమాలు రాష్ట్ర రాజకీయాల్లో చరిత్రాత్మకమైనవని పేర్కొన్నారు. కాపు సామాజిక వర్గానికి దిశానిర్దేశం చేసిన నాయకుడిని కోల్పోవడం ఆ వర్గానికే కాకుండా రాష్ట్రానికే తీరని లోటు అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ముద్రగడ పద్మనాభం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని బల్ల గిరిబాబు అన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# అంధకారంలో పలాస

**- పింటిభద్ర రోడ్ లో చిమ్మ చీకట్లు**

**-చిమ్మచీకట్లో ప్రమాదాల జోరు**

**పలాస, జులై 15 (వార్త):** అంధకారంలో పలాస మున్సిపాలిటీ రాజ్యమేలుతుందని, దీంతో తరుచుగా ఏదో ఒక చోట ప్రమాదాలు సంభవిస్తుంటాయి. పాత జాతీయ రహదారి పింటిభద్ర రోడ్ లో చిమ్మ చీకట్లు నెలకొనడంతో మందుబాబులు మద్యం సేవిస్తూ చీకట్లో ప్రమాదాలు కొని తెచ్చుకుంటారనని పట్టణవాసులు వాపోతున్నారు.

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వీధిదీపాలు లేక ప్రధాన రహదారులు చీకటిమయంగా మారుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు, వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.??ముఖ్యంగా కోసంగిపురం సమీపంలోని జాతీయ రహదారి (ఎన్ హెచ్) నుండి పట్టణంలోనికి వచ్చే సుమారు రెండు కిలోమీటర్ల ప్రధాన రహదారి పూర్తిగా అంధకారంలో మునిగిపోయిందని ప్రజల ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ఈ కీలకమైన రోడ్డుపై ఒక్క వీధిదీపం కూడా వెలగకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. ఈ మార్గంలో నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ?ఈ సమస్యపై పలుదఫాలుగా వార్తలు వస్తున్నా, స్థానికులు మొరపెట్టుకుంటున్నా మున్సిపల్ అధికారులలో కదలిక లేకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇంతజరుగుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లయినా లేకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?పట్టణ ప్రజల, వాహనదారుల భద్రత దృష్ట్యా ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు



కోరుతున్నారు. పాలకవర్గం లేకపోవడంతో కోట్ల రూపాయలు విద్యుత్ కోసం వెయ్యం చేస్తున్నామని పలు అనుమానాలకు దారి తీస్తున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏ ప్రాంతంలోనైనా వీధి దీపాలు వెలగడం లేదని సమాచారం ఇస్తే మున్సిపల్ అధికారులు వీధి దీపాలు లేవని, కాంట్రాక్టర్లు సరిపరా చేయడం లేదని సమాధానం చెబుతూ మున్సిపల్ అధికారులు దాట వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## పారదర్శకంగా రైతులకు ఎరువుల పంపిణీ



**సారవకోట, జులై 15 (వార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు రూపొందించిన మ్యాప్ విధానం ద్వారా రైతులకు ఎరువులను పూర్తిస్థాయి పారదర్శకతతో పంపిణీ చేస్తున్నామని సారవకోట మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కే. మురళీమోహన్‌రావు తెలిపారు. బుధవారం సారవకోట మండలం అంగూరు రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన ఎరువుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా ప్రతి అర్హ రైతుకు ఎరువులు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని చెప్పారు. ఎరువుల కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ క్రమబద్ధంగా ఎరువులు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన విధానాలకు అనుగుణంగా పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని, రైతులు అధికారులకు సహకరించి ఎరువుల పంపిణీని సజావుగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

**ఇచ్ఛాపురం, జులై 15(వార్త):** తెలుగుదేశం మున్సిపాలిటీ కమిటీ సభ్యులందరూ స్థానిక స్వేచ్ఛావతి అమ్మవారి గుడిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పార్టీ అభివృద్ధి గురించి చర్చించారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ గెలుపు గురించి అందరూ కృషి చేయాలని కోరారు. చాలా వార్డులోని రోడ్లు డ్రైనేజీలు నిర్మించుటకు ఎమ్మెల్యే,రాష్ట్ర విప్ బెందాలం అశోక్ బాబు కృషివలన ఇచ్ఛాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోరకు సుమారు 100 కోట్లు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే అశోక్ బాబు కి ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయవలసిందిగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పత్రి తవిటయ్య,ఎన్. కోటి,ధర్మారావు,లీలా రాణి,తదితరులు పాల్గొన్నారు .

## యూరియా పంపిణీపై రైతులకు అవగాహన




**నరసన్నపేట, జులై 15 (వార్త):** నరసన్నపేట మండలం చెన్నాపురంలో బుధవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో రైతులకు యూరియా పంపిణీ విధానంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సూర్యకుమారి పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఞ్రాూ×మీా యాప్ ద్వారా రైతులకు మూడు దఫాల్లో యూరియా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు తమ ఆధార్ నంబర్ నమోదు చేయగానే భూమి వివరాలు యాప్‌లో అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఆ వివరాల ఆధారంగా అవసరమైన మేరకు యూరియాను సరఫరా చేస్తామని చెప్పారు. యూరియా కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు అధికారుల సూచనల మేరకు ఎరువులను వినియోగించి పంటల సాగులో శాస్త్రీయ విధానాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు,

## హోమ్ మంత్రి అనితను కలిసిన శ్యామ్

**రాజాం, జులై 15(వార్త):** పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి పదివేలకు పైగా పోలీస్ యూనిఫామ్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని 6 వేల మంది విద్యార్థుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఉభయగోదావరి జిల్లా పట్టబద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరరం తో కలిసి శ్యామ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ గుంటూరి శ్యామ్ అందజేసారు. కాకినాడ లో హోమ్ మంత్రి అనిత ను సైతం ఇదే అంశం పై కలిసి నోటిఫికేషన్ వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఏజ్ రిలాక్సేషన్ సైతం ఇవ్వాలని ఇరువురిని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు, హోమ్ మంత్రి అనిత పోలీసు శాఖ లో ఉన్న ఖాళీల ఆధారంగా నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ తరపున అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కరోనా సమయంలో కాకినాడ పోలీసు ప్రధాన కార్యాలయానికి రెండు లక్షల విలువ చేసే ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు, మాస్కులు , శానిటైజర్స్ ను అందించగా. ఇటీవల కాలంలో రెండున్నర లక్షల విలువ చేసి స్టడీ మెటీరియల్ కాకినాడ ఎస్పీ గారి ఆదేశాల మేరకు 60 మంది హోంగార్డులకు ఉచితంగా అందించామని గుర్తుచేశారు. ఆయన అందిస్తున్న సేవా కార్యక్రమాలు విద్య సంస్థను విలువలతో నడుపుతున్న తీరుపట్ల సీఎం చంద్రబాబు నాయుడు, హోమ్ మంత్రి అనిత శ్యామ్ అభినందించారు.



## ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదకు వైద్య భరోసా



**జలుమూరు, జులై 15 (వార్త):** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం జలుమూరు మండలం రాణా గ్రామానికి చెందిన వాన లక్ష్మణరావుకు వెన్నెముక శస్త్రచికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.46,942 విలువైన చెక్కును మబగాంలోని తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా మారిందని పేర్కొన్న ఆయన, ప్రజలు అర్హత ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చెక్కు అందుకున్న వాన లక్ష్మణరావు కుటుంబ సభ్యులు తమ దరఖాస్తు త్వరితగతిన పరిశీలించి సహాయనిధి మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొందర, కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పట్ట ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ తర్ర పార్థివ్, బటన కేశవరావు, తంగి తారకేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దానయ్య కుటుంబానికి న్యాయం కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ



**పలాస, జులై 15 (వార్త):** హిట్ అండ్ రన్ కేసులో సాక్ష్యాల తారుమారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. పలాస-కాశీబుగ్గలో హిట్ అండ్ రన్ ఘటనలో మృతి చెందిన దుబ్బ దానయ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ కూటమి నాయకులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కాశీబుగ్గ ఎన్టీఆర్ విగ్రహం నుంచి మూడు రోడ్ల జంక్షన్ వరకు చేపట్టిన ఈ ర్యాలీలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై క్యాండిల్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. హిట్ అండ్ రన్ ఘటనకు కారణమైన నిందితులతో పాటు కేసులో సాక్ష్యాలను తారుమారు చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన టిడిపి పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు దుబ్బ దానయ్య మృతికి కారణమైన వారందరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, నేరానికి సహకరించిన వారినీ విడిచిపెట్టకూడదని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో ఏపీ టీపీసీ చైర్మన్ వజ బాబురావు, జిల్లా గ్రంధాలయశాఖ చైర్మన్ పీర్ కట్ల విఠల్, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు కామేష్, బడ్డ నాగరాజు, సప్ప నవిన్, సూరాడ మోహన్ రావు, గాలి క్రిష్ణారావు, అంబటి కృష్ణ మూర్తి, సంకు శ్రీకాంత్, పాలవలస వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో కాలువకు పునర్జీవం

**-లి రూ.75 వేలతో పూడిక తొలగించి పొలాలకు సాగునీరు తెచ్చుకున్న రామయ్యవలస రైతులు**

**- అధికారుల నిర్లక్ష్యంపై అన్నదాతల ఆవేదన**

**జలుమూరు, జులై 15 (వార్త):** ప్రభుత్వం, అధికారుల సాయంపై ఎదురుచూడకుండా తమ సమస్యకు తామే పరిష్కారం చూపిన శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం రామయ్యవలస గ్రామ రైతులు ఆదర్శంగా నిలిచారు. సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు సుమారు రూ.75 వేల సొంత నిధులు వెచ్చించి కాలువలో పూడిక తొలగించి నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించారు. రామయ్యవలస గ్రామానికి చెందిన సుమారు 50 మంది రైతులు కలిసి మహమ్మదపురం నుంచి కంబాలచెరువు వరకు ఉన్న వంశధార కాలువలో పేరుకుపోయిన పూడిక, పిచ్చి మొక్కలను తొలగించేందుకు జేసీబీ, రెండు ట్రాక్టర్లను అద్దెకు తీసుకుని పనులు చేపట్టారు. కాలువను శుభ్రం చేయడంతో సాగునీరు తిరిగి తమ పొలాలకు చేరి ఎండిపోతున్న పంటలకు ఊరట లభించింది. రైతులు మాట్లాడుతూ, కాలువలు పూడికతో నిండిపోవడం, పిచ్చిమొక్కలు పెరగడం వల్ల సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో చివరకు సొంత ఖర్చులతో కాలువను బాగుచేసుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం ఇప్పటికే వాతావరణ మార్పులు, ఎరువుల కొరత, పెరుగుతున్న సాగు వ్యయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సాగునీటి సమస్య మరింత భారంగా మారిందన్నారు. కాలువల నిర్వహణ, పూడిక తొలగింపు వంటి పనులను అధికారులు నిరంతరం చేపట్టాలని రైతులు కోరుతున్నారు. రామయ్యవలస రైతులు చూపిన చొరవ ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి కాలువల పరిరక్షణ, సాగునీటి సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం




**పలాస, జులై 15 (వార్త):** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెలలో ప్రతి బుధవారం చేపట్టవలసిన సమావేశ కార్యక్రమంలో భాగంగా ఈ నెల మూడవ బుధవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి, రెండవ బుధవారాల్లో యూనిట్, మండల స్థాయిలో నిర్వహించిన సమావేశాల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, స్థానిక అభివృద్ధికి సంబంధించిన అంశాలు, వివిధ శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సూచించిన అంశాలను నియోజకవర్గ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష సూచించారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటికి శాశ్వత పరిష్కారం చూపించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి నెల నిర్వహిస్తున్న కార్యక్రమం ప్రజలకు మరింత చేరువయ్యే పరిపాలనకు వేదికగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లోడగల కామేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరికట్ల విఠల్, మూడు మండలాల అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ కన్వీనర్ లు, యూనిట్ కన్వీనర్లు, యూనిట్ కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కోసం యాప్‌లో నమోదు చేసుకోవాలి



**సోంపేట, జులై 15 (వార్త):** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంటకు అవసరమైన ఎరువుల కోసం సాధారణ రైతులతో పాటు కౌలు రైతులు కూడా యాప్ లో పేర్లు నమోదు చేసుకోవాలని మండల తహసిల్దార్ బి.అప్పలస్వామి, మండల వ్యవసాయ అధికారి బి.నరసింహమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు బారువ, పలాసపురం గ్రామాల్లో బుధవారం గ్రామసభను నిర్వహించారు. యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. అవసరమైన మేరకు ఎరువులు పొందేందుకు యాప్ వినియోగం గూర్చి రైతులకు వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా ఎరువులు తప్పనిసరిగా అందుతాయని అన్నారు. వ్యవసాయ సహాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


## మన డబ్బులు మన లెక్కలపై అవగాహన



**సోంపేట, జులై 15 (వార్త):** స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపిఎం ఎస్.ప్రసాదరావు ఆధ్వర్యంలో బుధవారం మన డబ్బులు మన లెక్కల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సంఘం స్థాయిలో సూపర్ నారీ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. సోంపేట మండల స్థాయి సిబ్బందితోపాటు 53 మంది గ్రామ సంఘ సహాయకులకు ఈనారి యాప్ గూర్చి వివరించారు. మండల సంఘం అధ్యక్షులు బి. జానకి, సీసీలు, అకౌంటెంట్లు, ఎల్సీలు పాల్గొన్నారు.

## ఘనంగా కళాకారుల వేడుక

**కంచిలి, జులై 15 (వార్త):** జాడుపూడి గ్రామంలో కళాభారతి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కళాకారుల వేడుకను ఘనంగా నిర్వహించారు. కళాభారతి అధ్యక్షుడు సోమేశ్ చంద్ర దంపతుల 60 వసంతాల వేడుక పురస్కరించుకొని శివాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఈ వేడుకను నిర్వహించారు. పలాస,మందస, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం ప్రాంతాల కళాకారులు పాల్గొని చక్కనైన గీతాలను ఆలపించి వీక్షకులను తన్మయత్వంలో ముంచేత్తారు . సోమేశ్ చంద్ర కళా రంగంలో అందించిన సేవలను అందరూ కొనియాడారు. కార్యక్రమంలో కళాకారులు టీవీ రమణ, బెంధాలం రాజేష్, పెద్దిన గణపతి, మనికంఠ, హేమంత్, చక్రి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546